www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

బుధవారం 6, ఆగస్టు 2025 పేజీలు: 04



# అచ్చంపేటలో బిఆర్ఎస్‌కు బిగ్ షాక్

- అయోమయంలో పార్టీ నేతలు.. కార్యకర్తలు..
- పార్టీకి మోసం చేసిన గువ్వల వైపు మేము ఉండడం అంటున్న కార్యకర్తలు?
- 9న బిజెపి తీర్థం పుచ్చుకోనున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల?

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్/చారకొండ వెంకటేష్)–ఆగస్టు 5:

అచ్చంపేట నియోజకవర్గంలోని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పార్టీకి రాజీనామా చేయడం పట్ల నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీకి బారీ షాక్ తగలడంతో పార్టీ నేతలు, కార్యకర్తలు తమ గోడును ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక అయోమయంలో పడిపోతున్నారు. రెండు పర్యాయాలుగా బీఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందిన గువ్వల బాలరాజు 2023లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ చిక్కుడు మిగతా 2లో..



# చర్లపాలెంలో కుంకుమ పూజ

## పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి





(ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)–ఆగస్టు 05:

తొర్రూరు మండలంలోని చర్లపాలెంలో మంగళవారం శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ విగ్రహ పున ప్రతిష్టాపన మహోత్సవాల సందర్భంగా నిర్వహించిన కుంకుమ పూజ కార్యక్రమం భక్తి శ్రద్ధ భక్తులతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి పాల్గొన్నారు. అంగరంగ వైభవంగా కుంకుమ పూజ ఏర్పాటు చేశారు. ఈ కుంకుమ పూజలో మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు. కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు వారు సామాగ్రి తెచ్చికొని పూజలో నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. అమ్మవారి కృపతో గ్రామానికి శాంతి, ఐక్యత, సౌభాగ్యం కలగాలని కోరుకుంటున్నాను. మహిళలు తమ కుటుంబాల పట్ల సమర్పణతో పాటు, గ్రామ అభివృద్ధిలో కూడా భాగస్వామ్యం కావాలని, ఆధ్యాత్మిక పరంగా మన భవిష్యత్తు తరాలకి సాంప్రదాయాలను అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అని అన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువజన నాయకులు, భక్తజనులు పాల్గొన్నారు.



# చెర్రపాలెంలో కుంకుమ పూజ..
# పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీరెడ్డి

(మొదటిపేజీ తరువాయి..)

వంశీకృష్ణ బాలరాజు పై పోటీ పడి దాదాపు గతంలో ఎప్పుడు లేని విధంగా 50 వేల పైచిలుకు మెజార్టీతో గెలుపొందడం జరిగింది. ఓటమి చవిచూసిన నాటి నుండి బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గంలో పటిష్టంగా ఉన్నప్పటికీ నామమాత్రంగా అప్పుడప్పుడు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అచ్చంపేటకు వచ్చి పలు శుభకార్యాలలో పాల్గొంటూ వెళ్లేవాడు. బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పటిష్టంగా ఉన్నప్పటికీ వారికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తమ తమకు నచ్చినట్లు పార్టీకి రాజీనామా చేసి ఈనెల 9 న బిజెపి పార్టీలో చేరనున్నట్లు పలు ఊహాగానాలు వెలువెచ్చడం పట్ల కార్యకర్తలకు నేతలకు మింగుడు పడడం లేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ బీఆర్ఎస్ పార్టీ నేతలు గువ్వల బాలరాజు ఉంటూ పార్టీ గ్రామస్థాయిలో ఎక్కడ దిగజారకుండా నేతలు, కార్యకర్తలు చూసుకుంటున్నారు. గత రెండు రోజులు నుండి అచ్చంపేట నియోజకవర్గం లోని పదర, అమ్రాబాద్, లింగాల, ఉప్పునుంతల, బల్మూర్, చారగొండ, వంగూరు, అచ్చంపేట మండలాలలో గువ్వల బాలరాజు పార్టీ కి రాజీనామా చేయడం పట్ల క్షేత్రస్థాయిలో గుసగుసలాడుతూ పార్టీ నేతలు, కార్యకర్తలు ఎటువైపు వెళ్ళాలో తెలియక అయోమయంలో పడిపోతున్నారు. మరికొంతమంది నాయకులు, కార్యకర్తలు పార్టీకి మోసం చేసిన ఎవరైనా సరే వారి వెంట ఉండే ప్రసక్తే లేదని ముక్తకంఠంతో తెలుపుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ మాజీ సీఎం కేసీఆర్ నేతృత్వంలోనే మేము పనిచేస్తామని పార్టీ అభిమానులు తెలుపుతున్నారు. తమ స్వలాభాల కోసం పార్టీలు మారడం సరైన పద్ధతి కాదని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పై విమర్శల అస్త్రం గుప్పిస్తున్నారు. ఇలాంటి వ్యక్తులు పార్టీలో లేకపోవడమే మంచిదని అంటున్నారు. తల్లిపాలు తాగి అమ్మ రొమ్ము కావాలని వారికి భవిష్యత్తులో తగిన గుణపాఠం జరుగుతుందని పలువురు అంటున్నారు. నీ స్థాయిని బీఆర్ఎస్ పార్టీ తమ భుజస్కందాలపై పెట్టుకుని రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ ప్రజలను, పార్టీని మోసం చేసిన నీకు తగిన గుణపాఠం తప్పదని పరువులు హెచ్చరిస్తున్నారు. ఈనెల 9న మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకొని ఉన్నట్లు విశ్వాసనియా వర్గాల ద్వారా సోషల్ మీడియా, వాట్సప్ లో హల్చల్ అవుతుంది. ఏది ఏమైనప్పటికీ అచ్చంపేట నియోజకవర్గం లో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ కలిగిందని చెప్పవచ్చు.






ప్రజల సమస్యలు అడుగడుగునా తెలుసుకోవాలన్న తపనతో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి మరోసారి తన ప్రజాప్రేమను చాటుకున్నారు. అధికారం ఎక్కిన తర్వాత కార్లలో తిరుగుతూ ప్రజల మధ్యకి రాని నేతల కంటే భిన్నంగా సాధారణ రైతు మాదిరిగానే ట్రాక్టర్‌పై ప్రయాణించి ప్రజల గుండెల్లో చోటు సంపాదించుకున్నారు. రాయపర్తి మండలం తిరుమలయాపల్లి గ్రామ పరిధిలో జరిగిన డి.బి.ఎం. 55 కెనాల్లో జంగిల్ క్లీనింగ్ పూడికతీత పనులను ఘనంగా ప్రారంభించారు. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ నిధుల నుంచి సుమారు రూ. 8 లక్షల వ్యయంతో ఈ పనులు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రైతులు సాగునీటి కొరతతో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ శుద్ధి పనులు పూర్తయిన తరువాత తిరుమలయ్యపల్లి గ్రామ పరిధిలోని సుమారు 500 ఎకరాల సాగు భూములకు నిరంతరాయంగా సాగునీటి సరఫరా జరగనుందని వివరించారు.

పాలకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్టు5:

# మంత్రి పదవి కోసం
# ఎవరి కాళ్లూ పట్టుకోను



హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్టు5:

మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మ రోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి ఇస్తారా ఇవ్వా రా.. అది మీ ఇష్టం.. నేను మాత్రం దిగజారి బతకలేనని తెలిపారు. పార్టీలు మారిన వాళ్లకు పదవులు, నాలాంటి సీనియర్లకు అవమా నమా అని మండిపడ్డారు. ఎవరి కాళ్లు పట్టుకుని మంత్రి పదవి తెచ్చుకోవాల్సిన అవసరం తనకు లేదని అన్నారు. నల్గొండలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలోకి వచ్చినప్పుడు మంత్రి పదవి ఇస్తానని అన్నారని గుర్తుచేశారు. భువనగిరి ఎంపీ స్థానం గెలిచినప్పుడూ కూడా అదే మాట చెప్పారని అన్నారు. కానీ ఇప్పుడు పార్టీలు మారిన వాళ్లకు, తనకంటే చిన్నవారికి పదవులు ఇచ్చారని తెలిపారు. మంత్రి పదవి ఇస్తారా ఇవ్వరా.. మీ ఇష్టం అని అన్నారు. ఎవరి కాళ్లూ మొక్కి నేను పదవులు తెచ్చుకోగదలచుకోలేదని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. దిగజారి బతకడం నాకు తెలియదని అన్నారు. మనసు దిగజార్చుకుని బతకడం ఇక నావల్ల కాదంటూ అసహనం వ్యక్తం చేశారు. తన స్వార్థం కోసం పదవి అడగడం లేదని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. రాజకీయాల్లో పదవులు అడ్డం పెట్టుకుని సంపాదించుకోవాలని లేదని అన్నారు. మునుగోడు ప్రజల కోసం ఎంత దూరమైనా వెళ్తానని అన్నారు. రాజగోపాల్ రెడ్డికి మునుగోడు ప్రజలు, వాళ్ల సంక్షేమం కోసం కావాలన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి





### -సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి.
### -ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి సూచించారు. మంగళవారం పెద్దమందడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి గర్భిణీల సంఖ్య, ప్రసవాల నమోదు రిజిస్టర్, రక్త పరీక్షల రిజిస్టర్, ఓపి రిజిస్టర్ లను పరిశీలించారు. గత నెలలో ఎన్ని ప్రసవాలు జరిగాయి.. ప్రైవేటు ఆసుపత్రుల్లో ఎన్ని జరిగాయి అనే వివరాలను రిజిస్టరులో తనిఖీ చేశారు. జూలైలో ఒక ప్రసవం జరిగిందని అక్కడి సిబ్బంది చెప్పగా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కుక్క కాటు, పాము కాటుకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

ఎరువుల నిల్వ.. ధరల వివరాలు సూచిక బోర్డుపై ఉంచాలి.

ఏ రకమైన ఎరువులు ఎంత మోతాదులో నిలువలు ఉన్నాయి.. వాటి ధరల వివరాలను దుకాణం బయట సూచిక బోర్డుపై ఎప్పటికప్పుడు రాసి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. మండల కేంద్రంలోని హాకా ఫార్మర్స్ ఎరువుల దుకాణాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సూచిక బోర్డుపై నికర నిల్వలు రాసిపెట్టాలని ఏమైనా



ఇబ్బందులు ఉన్నాయా అని దుకాణ యజమానిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులు, తహసిల్దార్ సరస్వతి, మండల వ్యవసాయ అధికారి సైదులు యాదవ్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మంజుల, మెడికల్ ఆఫీసర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# జాతీయ ఎస్టీ కమిషన్ విచారణకు ఉన్నతాధికారుల డుమ్మా

### -అధికారులపై ఎస్టీ కమిషన్ అసంతృప్తి వ్యక్తం చేసినట్లు శివ నాయక్ ఆరోపణ

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

జాతీయ ఎస్టీ కమిషన్ విచారణకు హాజరుకాని కలెక్టర్, ఫారెస్ట్ అధికారులపై జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ అసంతృప్తి వ్యక్తం చేశారని బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ పేర్కొన్నారు. పెద్దగూడెం, క్రిష్ణగిరి తండాలకు చెందిన గిరిజనులు దేశానికి స్వాతంత్ర్యం రాకముందు నుంచి సాగు చేస్తున్న భూములను అధికారులు లాక్కోవడంపై జాతీయ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేయగా ఆగస్టు 5న విచారణకు రావాలని కమిషన్ నోటీసులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. కమిషన్ సూచన మేరకు తాను ఢిల్లీలోని జాతీయ ఎస్టీ కమిషన్ విచారణకు హాజరు కాగా పైన పేర్కొన్న ఇద్దరు ఉన్నతాధికారులు హాజరు కాకపోవడం పై ఎస్టీ కమిషన్ సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు ఆయన తెలిపారు.

# వనమహోత్సవంతో పచ్చదనం పెరుగుతుంది: పరమేశ్వర్ రెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం ఆగస్టు 5:**



ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్‌లో వనమహోత్సవాన్ని కాంగ్రెస్ నేత, మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం మొక్కలు నాటి, కాలనీవాసులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనమహోత్సవాన్ని ప్రతీ వ్యక్తి విజయవంతం చేయాలన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని %+ఎవీజ% పరిధిలో 30 వేల మంది మాజీ సైనికులతో 79 వేల మొక్కలు నాటుతున్నందుకు సంతోష్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ రాకేష్ అరెస్ట్



### -జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన కానిస్టేబుల్ రాకేష్ తో పాటు మరో ఐదుగురిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాకేష్ 2007లో కానిస్టేబుల్ గా విధుల్లో చేరి గోపాల్పేట పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ రియల్ ఎస్టేట్స్ వ్యాపారం చేస్తూ మోసాలకు పాల్పడినట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ లో గల పోలీసు శాఖలో భద్రత కార్యాలయంలో పరిపాలన అధికారిగా విధులు నిర్వహించే జి. కృష్ణమోహన్ ఫిర్యాదు మేరకు వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. రాకేష్ తో పాటు పోతు హరీష్ కుమార్, తాళ్లపల్లి మల్లేష్, జి. సందీప్, సుంకరి శేఖర్, బుక్క కిషోర్ కుమార్ లు ఒక బృందంగా ఏర్పడి నకిలీ పత్రాలు సృష్టించి ఒకే ఇంటిపై నాలుగు లోన్ లు తీసుకొని భద్రత, ఐఓబి, హెచ్డిఎఫ్సి, ఎల్ఐసి బ్యాంకులను మోసం చేశాడని ఆయన తెలిపారు. భద్రత లోన్ ద్వారా 26,80,000, ఐఓబి బ్యాంకు ద్వారా 20,00,000, హెచ్డిఎఫ్సి బ్యాంకు ద్వారా 25,00,000, ఎల్ఐసి ద్వారా 17,50,000 మొత్తం ఒకే ఇంటిపై 89,30,000 రూపాయలు మోసం చేశాడని తెలిపారు. అలాగే ఆయన మిత్రబృందం పేరిట పైన పేర్కొన్న బ్యాంకుల ద్వారా 2,61,89,000 లోన్లు తీసుకుని జల్సాలు చేశాడని చెప్పారు. కార్యక్రమంలో డిఎస్పి వెంకటేశ్వరరావు, సీఐ కృష్ణ, పట్టణ ఎస్ఐ హరిప్రసాద్, సిసిఎస్ ఎస్ఐలు రామరాజు, విజయ్ కుమార్, ఏఎస్ఐ రామకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ నగేష్, కానిస్టేబుల్ పురేందర్ గౌడ్ లు విచారణలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

# కలెక్టర్ ను కలిసిన అదనపు కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



ావనపర్తి జిల్లాకు అదనపు (రెవెన్యూ) కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన కీమ్యా నాయక్ మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు. విధి నిర్వహణలో భాగంగా సోమవారం ఆయన బాధ్యతలు చేపట్టినప్పటికీ కలెక్టర్ అందుబాటులో లేనందున మంగళవారం కలిసి విధుల్లో చేరుతున్నట్లు ఆయన తెలిపారు.

# ప్రపంచ తెలుగు మహాసభ సన్నాహక సమావేశంలో కవి నాల్లం శ్రీనివాస్‌కు సన్మానం

**తొర్రూర్ ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 05**

తెలుగు భాష ఔన్నత్యాన్ని, తెలుగువారి గొప్పతనాన్ని, సంస్కృతి, సాంప్ర దాయాలను చాటి చెప్పడమే లక్ష్యంగా 2016, జనవరి 3,4,5 వ తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాజధాని గుంటూరు జిల్లా అమరావతి లో గల గల శ్రీ సత్య సాయి స్పిరిచువల్ సిటీ 50 ఎకరాల సువిశాల ప్రాంగణంలో మూడు రోజులపాటు నిర్వహించ తలపెట్టిన మూడవ ప్రపంచ తెలుగు మహాసభల ప్రధాన ఉద్దేశమని ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు, గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు విజేత, సేవ్ టెంపుల్స్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ అన్నారు. ఈ తెలుగు మహాసభల నిర్వహణ సందర్భంగా




మహబూబాబాద్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఆ సంస్థ అధ్యక్షులు గుర్రపు సత్యనారాయణ అధ్యక్షతన మహబూబాబాద్ జిల్లా మహర్షి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన తెలుగు మహాసభల సన్నాహక సమాయత్తపు సమావేశం, కవి సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గజల్ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాసభల విశిష్టత ప్రాధాన్యతను వివరిస్తూ మహబూబాబాద్ జిల్లా కవులు కవిత్వం రచనలు సాను భూతితో కాకుండా అనుభూతితో వ్రాయాలని దాశరధి నడయాడిన నేల మానుకోట అని, మానుకోట ప్రాశాస్త్యాన్ని మహాసభల్లో ఎలుగెత్తి చాటాలని కవులను కోరారు. అనంతరం కవి సమ్మేళనం లో సుమారు 50 మంది కవులు పాల్గొనగా అందులో భాగంగా మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండలం, ఖానాపురం గ్రామానికి చెందిన కవి మహానగరంలో న్యూస్ రిపోర్టర్ నాల్లం శ్రీనివాస్ పాల్గొని తమ కవిత పఠనాన్ని వినిపించి నందుకు గాను గజల్ శ్రీనివాస్ ప్రశంసా పత్రం అందించి శాలువాతో నాల్లం శ్రీనివాస్ ను సత్కరించారు. ఈ సందర్భంగా నాల్లం శ్రీనివాస్ మాట్లాడుతూ 30 భాషల్లో, 150 దేశాల్లో ఆయా భాషలలో అనర్గళంగా సందర్భాను సారంగా ఎంత బిజీలో ఉండి కూడా ఒక్క రూపాయి కూడా ఆశించకుండా కళా ప్రదర్శనలు ఇచ్చి సాహిత్య రంగానికి, సేవా రంగానికి వన్నె తెచ్చిన ఘనత గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ విజేత, ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు, సేవ్ టెంపుల్స్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ కే దక్కుతుందని కవి నాల్లం శ్రీనివాస్ అన్నారు. తెలుగు మహాసభల్లో మహబూబాబాద్ జిల్లా కవులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని వారు ప్రకటించినందుకు కవి నాల్లం శ్రీనివాస్ ఈ సందర్భంగా గజల్ శ్రీనివాస్ కు జిల్లా పక్షాన, జిల్లా కవుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా ముందస్తు బోనాల పండుగ వేడుకలు

**తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 05**

తొర్రూరు పట్టణంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు ముందస్తు బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శారదా దేవి మాట్లాడుతూ బోనం ఎత్తుకున్న వారికి అన్ని కోరికలు నెరవేరాతయని, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయంలో భాగంగా బోనాల పండుగ నిర్వహించుకోవడం ఎంత సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విమలాదేవి,రేణుక, షేక్ దర్గా హుస్సేన్,మమత, మౌనిక,పల్లవి,రోజా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు అండగా నిలవాలి




**తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 05**

ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు అండగా నిలవాలని తొర్రూరు మాజీ సర్పంచ్,నాన్న, పెదనాన్న ఫౌండేషన్ చైర్మన్ ధారావత్ రాజేష్ నాయక్ అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు,కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు రాజేష్ నాయక్ మంగళవారం డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై, బెల్టులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. సమాజాన్ని సన్మార్గంలో నడపడానికి స్వచ్ఛంద సంస్థల కృషి ఎనలేనిదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల కల్పన,విద్యార్థుల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు పాటుపడటం ప్రశంసనీయమన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం వి.సరిత,ఉపాధ్యాయుడు,సునీత, సంధ్యారాణి, ప్రవీణ్ కుమార్, శిరీష, యమున, సతీష్,5వ వార్డ్ ఇంచార్జ్ ధరావత్ దేవేందర్, యాకయ్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్లో బంజారా భాష గుర్తింపుకై

# పోరాడాలని వినతి



**- ఢిల్లీలో ఈటెల రాజేందర్ ని కలిసిన గిరిజన సంఘాల నాయకులు**

**- బంజారా భాష అంతరించిపోకుండా కాపాడాల్సిన బాధ్యత అందరిది**

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ ఆగస్టు 5**

గిరిజన సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఢిల్లీలో వివిధ పార్టీ నాయకులను కలిసి బంజారా భాషను ఎనిమిదో షెడ్యూల్లో చేర్చే విధంగా కృషి చేయాలని పార్లమెంటులో మాట్లాడాలని వివిధ నాయకులను కోరడం జరిగింది. అందులో భాగంగా మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ గౌరవనీయులు శ్రీ ఈటెల రాజేందర్ ని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్ చౌహాన్ . బంజారా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్పతి నాయక్. బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివా నాయక్ . గిరిజన సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ పవర్. బిజీయా బిజీబిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకాంత్ నాయక్ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ కచ్చితంగా బంజారా భాషను గుర్తించి గుర్తించాల్సిందేనని సుమారు 17 రాష్ట్రాల్లో మాట్లాడే ఏకైక భాష బంజారా భాషా అని.. అటువంటి భాషను గుర్తించకపోవడం చాలా బాధాకరమని కచ్చితంగా పార్లమెంట్ సాక్షిగా బంజారా సమాజం యొక్క భాషా అంతరించిపోకుండా గలమెత్తి గుర్తింపు వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అందుకుగాను గిరిజన సంఘాల నాయకులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది రాబోయే కాలంలో కేంద్ర మంత్రులను అలాగే ప్రధానమంత్రి దృష్టికి కూడా తీసుకువెళ్లాలని కోరడం జరిగింది. ఇంకా ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ మాణిక్యం ఠాకూర్ ని అలాగే అనేకమంది నాయకులను కలిసి గిరిజన సంఘాలు వారి యొక్క వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది